# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం ꠰ 22 జనవరి 2026 ꠰ ■ 12 పేజీలు




12

## వైభవంగా ప్రారంభమైన వసంత పంచమి వేడుకలు



- డిప్యూటీ సీఎం భట్టి
- రూ.200 కోట్లతో నిర్మించునున్న పాఠశాల సముదాయానికి శంకుస్థాపన
- పాల్గొన్న మంత్రి అడ్లూరి, ఎమ్మెల్యేలు..
- ఆదివాసుల సమస్యల పరిష్కారానికి కృషి
- దంతన్‌పల్లిలో నూతన ఇందిరమ్మ గృహాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం
- నాగోబాను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి
- కోలాంగూడలో కొమురం సూరు విగ్రహానికి భట్టి విక్రమార్క ఘననివాళి



## పేద విద్యార్థులందరికి గుణాత్మక విద్య అందించేందుకు

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

పేద విద్యార్థులందరికి, వివిధ వర్గాల వారికి ఒకే చోట గుణాత్మక విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.బుధవారం ఉట్నూర్ మండలంలోని కుమ్మరితాండ గ్రామ సమీపంలో రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మిచనున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఒకే చోట ఉండనున్నాయన్నారు. ఈ స్కూల్ లో సకల సౌకర్యాలతో భవనం ఏర్పాటు చేయబడుతుందన్నారు. నిర్మాణం విషయంలో నిబంధనలు పాటిస్తూ నిర్ణీత సమయానికి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గిరిజన బిడ్డలు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించి, దేశ భవిష్యత్తును నిర్మించే ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. వివరాలు 10వ పేజీలో



12

## ఖానాపూర్ పట్టణ అభివృద్ధే లక్ష్యం

### ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్ మున్సిపాలిటీతో పాటు పట్టణ సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యులు, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని 11, 12 వార్డుల్లో బుధవారం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు.

## నమో..
# నాగోబా

పేర్సపెన్ దేవతకు పూజలు... బాన్ దేవతలకు సంప్రదాయ పూజలు చేసిన మెస్రం వంశీయ పెద్దలు





8

### నాగోబాను దర్శించుకున్న
## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో వెలసిన మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం సాయత్రం దర్శించుకున్నారు. వారితో పాటు రాష్ట్ర మంత్రి అట్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు

- వాహనదారులకు దృష్టి లోపం ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది
- ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు..
- రిమ్స్ వైద్యులచే కంటి పరీక్షల నిర్వహణ
- డ్రైవర్లకు కంటి అద్దాలను అందజేస్తానని హామీ
- మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇకపై జరిమానాతోపాటు కేసు నమోదు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** వాహనదారులకు దృష్టి లోపం ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. డిఫెన్సివ్ డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ వాహన నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలలో ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆటో యజమాని “అభయ మై టాక్సీ ఇస్ సేఫ్” అనే కార్యక్రమంలో పాలు పంచుకోవాలని, దీని ద్వారా లక్ష రూపాయల ప్రమాద బీమా కల్పిస్తుందని తెలిపారు. ముఖ్యంగా ఆటోలలో టాక్సీలలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, నిషేధిత పదార్థాలను, వస్తువులను, వాటిని రవాణా చేయకుండా ఉండాలని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయాలని తెలిపారు. ఈ ఉచిత కంటి పరీక్ష నందు ఆదిలాబాద్ పట్టణానికి చెందిన 300 మంది ఆటో, టాక్సీ, లారీ డ్రైవర్లు పాల్గొన్నట్లు తెలిపారు. వీరందరికీ ఆదిలాబాద్ రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నందు నిష్ణాతులైన వైద్యులు డాక్టర్ సుమన్ మరియు ప్రశాంతి చే వైద్య పరీక్షలను నిర్వహించినట్లు, జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా పరీక్షలను పరిశీలించి, నిరుపేద డ్రైవర్లకు ఉచితంగా కంటి అద్దాలను ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చారు. మూడు నెలలకు ఒకసారి కంటి పరీక్షలను చేస్తూ ఉండాలని, ఖాళీ కడుపుతో వాహనాలను నడపవద్దని సూచించారు. ప్రతిరోజు వ్యాయామం చేస్తున్నప్పుడు ఆరోగ్యం సక్రమంగా ఉంటుందని తెలిపారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని డ్రంక్ డ్రైవ్ చేసిన వాహనాలను సీజ్ చేయబడతాయని తెలియజేశారు. అదేవిధంగా పరిమితికి మించి ప్రయాణికులతో నడుపుతున్న వాహనాలపై, ఆటోల పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. ఆటోలు, వాహనాల ద్వారా నేరాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, బి ప్రణయ్ కుమార్, రిమ్స్ వైద్యులు ప్రశాంతి, సుమన్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, పోలీసు డాక్టర్ శాంతరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మందమర్రి సర్కిల్ పరిధిలో నూతన సీఐ, ఎస్సైలు బాధ్యతల స్వీకరణ



**మందమర్రి, జనవరి 21 (ప్రభాత సమాచారం)** రామగుండం కమిషనరేట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు మందమర్రి సర్కిల్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ లు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. మందమర్రి నూతన సీఐ గా పర్సా రమేష్ బాధ్యతలు చేపట్టారు .సీఐ పర్సా రమేష్ గతంలో కరీంనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గావిధులు నిర్వర్తించి పదోన్నతి పై మందమర్రి సీఐ గా రావడం జరిగింది. మందమర్రి నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గోపతి నరేష్ గతంలో భూపాలపల్లి ఎస్సై గా నరేష్ విధులు నిర్వర్తించారు, రామకృష్ణాపూర్ నూతన ఎస్సైగా జె. శ్రీధర్ రావడం జరిగింది. గతంలో జైపూర్ ఎస్సై గా శ్రీధర్ విధులు నిర్వర్తించి రామకృష్ణపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు. దీంతో ఒకే సారి ముగ్గురు బుధవారం రోజున ఆయా బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా శాంతిభద్రతల పరిరక్షణే తన ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ను అమలు చేస్తూనే, చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలను పూర్తిగా అరికడతామని, అలాగే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారు, ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



## రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు

**ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా, ఆదిలాబాద్ జిల్లా పోలీసు శాఖ ‘అరైవ్ అలైవ్’ కార్యక్రమంలో భాగంగా జనవరి 25న మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 6 గంటల వరకు స్థానిక డైట్ కళాశాల మైదానంలో రంగోలి పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొదటి మూడు స్థానాలకు బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేస్తారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జనవరి 26న జిల్లా పోలీసు కార్యాలయంలో అవార్డులు ప్రదానం చేస్తారు.

## ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ రాజు బదిలీ

**ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా జి.రాజు ను ప్రభుత్వం బుధవారం నియమించింది. మంచిర్యాల జిల్లా క్యాతన్ పల్లి గ్రేడ్-2 మున్సిపాలిటీ కమిషనర్‌గా పనిచేస్తున్న జి. రాజును ఆదిలాబాద్‌కు బదిలీ చేశారు. ఆదిలాబాద్ కమిషనర్ రాజును రామగుండం కార్పొరేషన్ సెక్రటరీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి.

## వెదురు వేలంపాట వాయిదా

**ముథోల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** మండలంలోని ముద్గల్ బ్యాంబు ఫామ్ నందు వేలంపాట కమిటీ ఆధ్వర్యంలో వెదురు కర్రల వెదురు కర్రల బహిరంగ వేలంను బుధవారం నిర్వహించారు. వేలంపాటలో నలుగురు పాటదారులు పాల్గొన్నప్పటికి అనుకున్న ధర రానందువలన కమిటీ సభ్యులు ఇట్టి వేలంపాటను వాయిదా వేయడం జరిగిందని, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి బివి రమణ, తెలిపారు. తదుపరి వేలం పాట తేదీని కమిటీ ద్వారా నిర్ణయించి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ వేలంపాటలో జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ అధికారి బివి రమణ, ముథోల్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరాజు, ముథోల్ ఇన్చార్జి ఎంపీడీవో అశోక్, భైంసా ఉద్యాన అధికారి షేక్ జావిద్ పాష, ముథోల్ మండల వ్యవసాయ అధికారిని రచన, ముద్గల్ గ్రామ సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ గోపాల్, మోయిన్ మియా, వేలంపాటదారులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కెరమెరి, జనవరి 21 (ప్రభాత సమాచారం)** మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కోవ లక్ష్మి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్’ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెరమెరి సర్పంచ్ ఆనంద్ రావు, నిషాని సర్పంచ్ అంబారావు, మెట్ట పిప్పిరి సర్పంచ్ కొద్దు, అగర్ వాడ సర్పంచ్ రోజా, ఇందాపూర్ సర్పంచ్ బుచ్చయ్య ,మాజీ ఎంపీపీ మోతిరామ్, మాజీ వైస్ ఎంపీపీ కలాం,మండల అధ్యక్షులు రాథోడ్ అంబాజీ,నాయకులు యునుస్, రూపులల్, కంబాల వినేష్, నిషార్, శ్రీనివాస్,అధికారులు పాల్గొన్నారు.





## విద్య, వైద్యం, రోడ్డు సౌకర్యాలపై దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ హరితకు ప్రజాసంఘాల వినతి

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ కే.హరితను ప్రజాసంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని ప్రధాన సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో విద్య, వైద్యం, రోడ్డు సౌకర్యాల లోపం తో ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డిగ్రీ, పీజీ, సాంకేతిక కళాశాలలు ఏర్పాటు చేయాలని, పూర్తయిన బీసీ పోస్ట్ మెట్రిక్ కళాశాలను ప్రారంభించాలని కోరారు. డైట్ కళాశాల పరిశుభ్రం చేసి అడ్మిషన్లు ప్రారంభించాలన్నారు. ఎస్సీ ప్రీ మెట్రిక్ హాస్టల్‌లో అదనపు గదులు నిర్మించడంతో పాటు ఎస్సీ, బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు సొంత భవనాలు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జిల్లా ఆసుపత్రిలో డాక్టర్లు, టెక్నీషియన్లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని, ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గుండి, అప్పపెల్లి, తుంపెల్లి, కనర్ గాం, అనార్పల్లి వాగులపై వంతెనలు, కిరిడి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని, జనకాపూర్ క్రీడా మైదానానికి సదుపాయాలు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టీకానంద్, కార్యదర్శి కార్తీక్, టీఏజీఎస్ జిల్లా అధ్యక్షుడు మాలశ్రీ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం





- కేంద్రీయ విద్యాలయం ద్వారా గుణాత్మక విద్య
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్
- బాల సదనం పనుల పరిశీలన

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన గుణాత్మక విద్య అందించబడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరుగుతూ ఉంటాయని, ఈ నేపథ్యంలో వారి పిల్లలకు విద్యా సంవత్సరంలో ఆటంకం కలగకుండా ఈ విద్యాలయాల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి నిర్ణీత సీట్లు కల్పించడం జరిగిందని, సీట్ల ఎంపికలో పూర్తి పారదర్శకంగా లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంగీతం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు, చిత్రలేఖనం ఇతర విభాగాలలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలలో విద్యనభ్యసించిన విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ అద్భుతాలు సృష్టించగలరని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, కష్టపడి పని చేయడం, టీం వర్క్ అలవాటు అవుతుందని తెలిపారు. ఇతర పాఠశాలలతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యా విధానాలు వేరుగా ఉంటాయని తెలిపారు. విద్యాలయ భవనాలలో పూర్తి సౌకర్యాలు కల్పించబడి, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. విద్యార్థికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, అన్ని రంగాలలో క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు మాత్రమే కాకుండా అందరితో స్నేహభావంతో కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. బాలల సంరక్షణ కొరకు 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు



**శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చర్యలు - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు - 2026 శాంతియుతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగేలా 163 బిఎన్ఎస్ఎస్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్, పోలింగ్, లెక్కింపు వంటి కీలక కార్యక్రమాల సమయంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చట్ట ప్రకారం పోలింగ్ ముగిసే సమయానికి నిర్ణయించిన 48 గంటల వ్యవధిలో నిబంధనలను ఉల్లంఘించే కార్యక్రమాలు, బహిరంగ సమావేశాలు నిషేధించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి బహిరంగ సభ, ఊరేగింపు, ప్రసంగాలు, ప్రసార, ప్రచార సాధనాల ద్వారా ప్రచారం, ఓటర్లను ప్రభావితం చేసే కార్యక్రమాలను నిర్వహించడం నిషిద్ధమని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఆయుధాలు కలిగి ఉండడం, ప్రచార వాహనాలు, ప్రచారం చేయడం, 5 కంటే ఎక్కువమంది కలిసి ఉండడం, ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయడం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై భారత్ నాగరిక్ సురక్ష సంహిత చట్టంతో పాటు ఎన్నికల సంఘం నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## సీఎం రేవంత్ రెడ్డిపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే కోవ లక్ష్మి

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
ఇటీవల ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పార్టీ నాయకులతో కలిసి బుధవారం జిల్లా ఎస్పీ నితికా పంత్‌కు ఫిర్యాదు చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ద్వేషాన్ని, బెదిరింపులను ప్రోత్సహించే వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బుర్స పోచయ్య, చూనార్కర్ సతీష్, ఉప సర్పంచ్ మామిడి లక్ష్మి, నాయకులు మర్సకోల సరస్వతి, అహ్మద్, చిలువేరు వెంకన్న, అలిబిన్ అహ్మద్, నారాయణ, నిస్సార్, శ్రీనివాస్, దూడల అశోక్, గోపాల్, జావీద్, అన్సార్, సీహెచ్. రవి, సాయి శ్రవణ్, సల్మాన్, శంకర్, సతీష్, తుకారాం, రాకేష్, ధర్మారావు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలసిన టీఎన్‌జీవోలు

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కే.హరితను బుధవారం టీఎన్ జీవో జిల్లా సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో జిల్లా కార్యవర్గ సభ్యులు, స్థానిక యూనిట్ సభ్యులు పాల్గొని నూతన కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.





## డిప్యూటీ సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లను పరిశీలనలో జిల్లా ఎస్పీ

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గురువారం జిల్లా పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ పోలీస్ అధికారులను ఆదేశించారు. కెరమెరి, జైనూర్ మండలాల్లో సీఐలు సత్యనారాయణ, రమేష్ తో కలిసి ఎస్పీ వేర్వేరుగా పర్యటించి డిప్యూటీ సీఎం పాల్గొనే కార్యక్రమాల వద్ద ఏర్పాటు చేసిన పోలీసు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. డిప్యూటీ సీఎం పర్యటన సజావుగా సాగేందుకు తాగు చర్యలు తీసుకోవడంతో పాటు కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# సర్పంచ్‌లు గ్రామాల్లో వందశాతం అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలి

**మంచిర్యాల జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం**



**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
ముల్కల్లలోని ఐజా కాలేజీలో జరుగుతున్న సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమానికి జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం హాజరై ఉల్లాస్ - అమ్మకు అక్షరమాల కార్యక్రమంపై సర్పంచ్‌లకు అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ గ్రామాలను 100% అక్షరాస్యత సాధించేలా కృషి చేయాలని, గ్రామాల్లో నిరక్షరాసులైన వయోజనులు ప్రతి ఒక్కరు చదువు నేర్చుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. తమ గ్రామాల్లో అమలవుతున్న అమ్మకు అక్షరమాల కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గ్రామాల్లోని విద్యార్థులు అందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, ప్రతి నెల జరిగే ఉపాధ్యాయ- తల్లిదండ్రుల సమావేశానికి తప్పకుండా తల్లిదండ్రులు హాజరయ్యేలా చూడాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో మోహన్, సుమన్, చెన్నూరు, జైపూర్, భీమారం, హాజీపూర్, మందమర్రి, లక్సెట్టిపేట మండలాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



# ఒక నిర్లక్ష్యపు చర్య జీవితాంతం బాధ మిగిలిస్తుంది

## ప్రమాదాల నివారణకు అందరం కలిసి పనిచేద్దాం - రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో ఒక నిర్లక్ష్యపు చర్యతో వారి కుటుంబంలో జీవితాంతం బాధను మిగిలిస్తుందని రామగుండం సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. బుధవారం మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన "అరైవ్-- అలైవ్" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లడారు. రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు సురక్షితమైన ప్రయాణ వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రజలందరూ కలిసి పనిచేయాలన్నారు. వాహనదారులు ఇంటి నుంచి బయలుదేరి సురక్షితంగా గమ్యాన్ని చేరి తిరిగి క్షేమంగా ఇంటికి చేరుకోవాలనే ప్రధాన లక్ష్యంతోనే ఈ అరైవ్-- అలైవ్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా, సమాజానికి సంబంధించిన అంశమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. హెల్మెట్ ప్రాముఖ్యత అందరికీ తెలిసినప్పటికీ, దాన్ని ధరించకపోవడమే అనేక ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని సీపీ పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు శాశ్వత అంగవైకల్యంతో జీవితాంతం బాధపడాల్సి వస్తోందన్నారు. ఎక్కువగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని సూచించారు. మానవ తప్పిదాలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని, అందుకే పట్టణాలు, గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేశామని, ప్రమాదం జరిగిన ప్రదేశాలను కమిటీ సభ్యులు పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించి, ఆ ప్రాంతంలో మళ్లీ ప్రమాదాలు జరగకుండా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రమాదాల రహిత కమిషనరేట్ గా తీర్చిదిద్దేందుకు మూడు (ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్ (అవగాహన), ఎన్ఫోర్స్ మెంట్ (కఠినంగా అమలు) విధానాలను అమలు చేస్తున్నామని, సమాజంలోని మారుమూల ప్రాంతాల వరకు సమాచారాన్ని చేరవేసే శక్తి మీడియాకు ఉన్నందున, పోలీస్ శాఖ సమన్వయంతో మీడియా రోడ్డు భద్రత సందేశాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని సీపీ కోరారు. అనంతరం అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అరైవ్-అలైవ్ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ అధ్యక్షతన కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు ప్రమోద్ రావు, అశోక్, శ్రీలత,నరేష్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.



## రెండు వైన్ షాపులు

# సీజ్ చేసిన పోలీసులు

**కాగజ్‌నగర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని గూడెం, బెజ్జూర్ వైన్ షాపులు బుధవారం ఎక్సైజ్, టాస్క్ పోలీస్ అధికారులు సీజ్ చేశారు. మద్యం దుకాణాల్లో ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్, స్థానిక ఎక్సైజ్ అధికారుల ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుపుతున్నట్లు తేలడంతో ఇరు దుకాణాలపై కేసు నమోదు చేసిన ఆబ్కారీ శాఖ అధికారులు. గూడెం రేణుక వైన్స్, బెజ్జూర్ తిరుమలమణికంఠ వైన్స్‌లపై కేసు నమోదు చేసి సీజ్ చేసినట్లు కాగజ్‌నగర్ ఎక్సైజ్ సీఐ వి.రవి, తెలిపారు. సోదాల్లో స్టేట్ టాస్క్ ఫోర్స్ సీఐ బిక్షారెడ్డి, ఎస్సై సురేష్, లోపానంద్, హెడ్ కానిస్టేబుల్ అంబాజీ, కానిస్టేబుల్ కుమార్ స్థానిక ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం

**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

మార్కండేయ జయంతిని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎంసిహెచ్ ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం పట్టణ యువజన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అల్ప ఆహార పంపిణీ చేశారు. పద్మశాలీలు తమ కులదైవంగా భావించి ప్రతి ఏటా మార్కండేయ జయంతి ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే నేడు ప్రసూతి ఆస్పత్రిలో తమ వంతు సామాజిక సేవలో భాగంగా ఈ అల్పాహారాన్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా బ్లడ్ డొనేషన్‌తో పాటు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువజన పద్మశాలి సంఘం అధ్యక్షులు తలకొక్కుల నరహరి అధ్యక్షులు, భాస్కర్, చిట్టి, నవీన్, వినోద్, శీను, ప్రధాన



కార్యదర్శి నవీన్, కోశాధికారి జగదీష్, అరవింద్, ఉప అధ్యక్షులు, రమణ, కార్తీక్, రమేష్, సభ్యులు, ప్రతిష్, శీను, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలు ప్రారంభం

**సారంగాపూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**



మండల కేంద్రంతో పాటు స్వర్ణ, జామ్, చించోలి (బి) క్లస్టర్‌లో క్రీడా పోటీలను మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది ఎంపీడీవో లక్ష్మీ కాంతా రావు, ఎంఇఓ మహేందర్ తోపాటు ఆయా గ్రామాల సర్పంచులతో కలసి సీఎం కప్ 2026, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు యూనిఫామ్, క్రికెట్ కిట్లు, వాలీబాల్స్ ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభకు అపార అవకాశాలు ఉన్నాయని అన్నారు. విద్యార్థులు క్రీడలను కేవలం పోటీలుగా కాకుండా, ఆరోగ్యకరమైన జీవన విధానంగా అలవాటు చేసుకోవాలని సూచించారు.క్రీడల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. క్లస్టర్ స్థాయిలో ప్రతిభ కనబర్చిన మండల జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.



## గాంధారి మైసమ్మ జాతరకు

# పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

## మంచిర్యాల మండల అధికారి శ్రీనివాస్ రావు

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 30, 31, ఫిబ్రవరి 1 తేదీలలో జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట ప్రాంతంలో జరగనున్న గాంధారి మైసమ్మ జాతరకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధికారి కార్యాలయంలో జాతర ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, తాగునీటి సరఫరా, ఆరోగ్య శాఖ, పారిశుధ్యం, అగ్నిమాపక, రవాణా శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, జాతర నిర్వహణ కమిటీ ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, త్రాగునీరు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ సేవలు, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, అగ్నిమాపక ఏర్పాట్లు తదితర పనుల నిర్వహణ సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాటు, పరిశుభ్రమైన పరిసరాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు, జాతర కమిటీ ప్రతినిధులు సమన్వయంతో పని చేసి ప్రశాంత వాతావరణంలో జాతర విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 22న జిల్లా విద్యాసంస్థలకు సెలవు

**ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్‌లో జరిగే చారిత్రాత్మక నాగోబా జాతర ప్రజా దర్బార్ సందర్భంగా, జనవరి 22న ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు స్థానిక సెలవు ప్రకటిస్తూ కలెక్టర్ రాజర్షి షా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలలకు ఈ సెలవు వర్తిస్తుంది. ఈ సెలవుకు బదులుగా మార్చి రెండవ శనివారం విద్యాసంస్థలు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు.

# కవి వెంకట్‌కు 'అక్షరప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం'

**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్‌కు చెందిన ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత, సంస్కృతభాషా ప్రచార సమితి ఆదిలాబాదు నిజామాబాదు ఉమ్మడి జిల్లాల వ్యవస్థాపక అధ్యక్షులు డా బి.వెంకట్ విజయవాడలో అక్షరప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారమును బుధవారం అందుకున్నారు. శ్రీధర్ శ్రీ కళావేదిక అంతర్జాతీయ సంస్థ అధ్యక్షులు డా.కత్తిమండ ప్రతాప్ కుమార్, జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీనాగభూషణం, జాతీయ ప్రణాళిక అధికారి డా.పార్థసారథి, జాతీయ కార్యదర్శిశ్రీ హరికోటి, ప్రముఖ శంఖునాదం ప్రముఖ దంపతులు నరసింహ్మారావు ల చేతుల మీదుగా అందుకున్నారు. భారత దేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, గోవా, మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలనుండి 360 మందికి పైగా కవులు కవయిత్రులు పాల్గొన్నారని వెంకట్ చెప్పారు. 40



సంవత్సరాల సాహిత్య సాంస్కృతిక కళా ఆధ్యాత్మిక విద్యా సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ పురస్కార మును ప్రతాప్ అందజేశారని ఆయన చెప్పారు. తెలుగు సాహిత్య వైభవం పై చక్కటి సందేశమును ఇచ్చానని చెప్పారు.



## జిల్లా పోలీస్ శాఖ
# క్యాలెండర్ ఆవిష్కరణ

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ క్యాలెండర్ ను జిల్లా ఎస్పీ నితికా పంత్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్.ఐ హోంగార్డ్స్ విద్యాసాగర్, జిల్లా పోలీస్ సంఘం ప్రెసిడెంట్ విజయశంకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వామి, జాయింట్ సెక్రటరీ బిజిమాన్, దేవాజీ, సి.సి. కిరణ్, డీపీవో సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే




**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలోని విజయ హైస్కూల్‌లో రెండవ తరగతి చదువుతున్న మహంతి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్టు ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి తెలిపారు. అదిలాబాదులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలో 60 మీటర్ల పరుగు పందెంలో రెండవ తరగతి చదువుతున్న మహంతి ప్రతిభ సాధించడంతో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు అయ్యగారు భూమయ్య నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధం చేయాలని కలెక్టర్ కె హరిత అన్నారు. బుధవారం ఉదయం ప్రార్థన సమయానికి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని తెలిపారు. విద్యా ర్థులకు మెనూ ప్రకారం సకాంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని చెప్పారు. విద్యార్థు లకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యాబోధన చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ క్రమంలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విదయ అందించాలని ఉపాధ్యా యులకు సూచించారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలుఉ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.




# ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
మార్కండేయ జయంతిని పురుస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఉత్తరవాహిణి నది తీరంలో ఉన్న భక్త మార్కండేయ ఆలయంలో వేదపండితులు నాగేశ్వర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. మహిళలు భక్తి గీతాలు, కోలాటం అత్యంత ఆకర్షణీయంగా నిలిచింది. ఈ శోహయాత్ర ఆలయం నుంచి ప్రారంభమై సాయిబాబా ఆలయం, అంబేద్కర్ చౌక మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. రెబ్బెన మండలం గోలేటిలో పద్మశాలి వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో బుధవారం మార్కండేయ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంగను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు రాజమల్లు, వెంకటేశ్వర్లు, వీరస్వామి, చందర్, శంకర్, కైలాసం, అనీల్ కుమార, సమ్మయ్య, సాయికిరణ్, రవీందర్, శ్రీనివాస్,



సరస్వతి, స్వరూపరాణి, వెంకటలక్ష్మి, శారద, రుచిత, రాణి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. వాంకిడి మండల కేంద్రంలో మార్కండేయ జయంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు సతీష్, పెంటయ్య, రామకృష్ణ, రాకేష్ కుమార్, రాజు, సాయి, విఘ్నేష్, సాయికిరణ్, ప్రశాంత్, సాయి పవన్, సాయిప్రణీత్, అఖిల్ పాల్గొన్నారు.

# సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల డ్రామా




## బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
సిట్ విచారణ పేరుతో కాంగ్రెస్, బీఆర్ ఎస్ నాయకులు డ్రామా ఆడుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాల యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ ఎస్ పార్టీ నాయకులు చేసిన అవినీతిని బయట పెడతానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికీ ఒక్క బీఆర్ ఎస్ పార్టీ అవినీతిని వెలికితీయలేదన్నారు. రెండు పార్టీల వెనుక చీకటి ఒప్పందం ఉందని విమర్శించారు. సింగరేణి బొగ్గు బ్లాకుల కుంభకోణంపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను ఒక ఏటీఎంగా మార్చిందన్నారు. సమావేశంలో నా యకులు పెద్దపల్లి పురుషోత్తం, గాజుల ముకేష్ గౌడ్, వెంకటేశ్వర్ రావు, కృష్ణమూర్తి, ఆంజనేయులు, వెంకటకృష్ణ, మల్లికార్జున్, రాజ్ కుమార్, శ్రీశైలం, మధుసూదన్ రావు, రాకేష్ రెన్వా తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలోని ఎస్సీలకు రాజ్యాంగ హక్కులు కల్పించాలి

**నార్నూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
ఏజెన్సీలోని ఎస్సీలకు రాజ్యాంగపరమైన హక్కులు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ షెడ్యూల్ కులాల పోరాట ఉపాధ్యక్షుడు, దళిత అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్, గాదిగూడ మండలంలో నాయకులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ప్లా కార్డులతో తహసీల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రెవెన్యూ శాఖ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలోని ఎస్సీలకు కనీసం రాజ్యాంగ పరమైన హక్కులు కల్పించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవు తున్నాయని ఆరో పించారు. ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకునే నాథులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస హక్కులు లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమవుతున్నా రని అన్నారు. కనీస హక్కులు కల్పించని పక్షంలో రానున్న




ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ఏజెన్సీలో ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించేందుకు సన్నతమవుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దుర్గే కాంతారావు, సంతోష్ మాన్నే, నరహరి కాంబ్లే, లోకండే దేవరావు తదితరులు ఉన్నారు.




## ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత
# నియమాలు పాటించాలి
### బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్‌హెచ్‌వో

**బెల్లంపల్లి, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
ప్రతీ ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ శ్రీనివాస రావు సూచించారు. పట్టణంలో రోడ్డు ప్రమాదాలు తగ్గించి, యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు బుధవారం ప్రగతి జూనియర్ కళాశాలలో రోడ్డు భద్రత ప్రచారంలో భాగంగా నిర్వహించిన 'అరైవ్, అలైవ్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యువతకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ప్రమాదాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని, మద్యం తాగి వాహనం నడపరాదని, మొబైల్ ఫోన్ వాడవద్దని, స్పీడ్ లిమిట్ పాటించడంతో పాటు ఓవర్ లోడ్‌తో వాహనం నడుపవద్దని సూచించారు. రోడ్డు ప్రమాదాలు కేవలం వ్యక్తిగత నష్టం కాదని, కుటుంబాలకు, సమాజానికి తీవ్ర నష్టమని, యువతే భవిష్యత్తు అని, వారు రోడ్డు భద్రతను పాటించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించి ప్రతి ఒక్కరు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలను నివారించడానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. అనంతరం కాలేజీలో, ఇతర ప్రభుత్వ కార్యాలయాల నోటీస్ బోర్డులపై, బెల్లంపల్లి నగరంలోని ముఖ్యమైన ప్రదేశాల గోడలపై పోస్టర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి వన్ టన్ ఏఎస్సై మహేంద్ర పాలన్, కానిస్టేబుళ్లు ఆర్. శ్రవణ్, జి. గణేష్, ప్రగతి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, కాలేజీ అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిని దోచుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

## మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**శ్రీరాంపూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ నాయకులు సింగరేణిని దోచుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్, టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. నైనీ బ్లాకును కాంగ్రెస్ నాయకులకు ధారాదత్తం చేసే ప్రయత్నం విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం జీఎం మునిగంటి శ్రీనివాస్ కు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి నైనీ బ్లాకును కట్టబెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. ప్రజా పాలన పేరుతో సీఎం తన బంధువులకు తెలంగాణ సొమ్మును దోచిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సైట్ విజిట్ పేరుతో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతూ, తమ అనుమాయులకు కాంట్రాక్టులు ఇచ్చేస్తుందన్నారు. తద్వారా పెద్దమొత్తంలో కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. సింగరేణి నిధులతో ఫుట్ బాల్ క్రీడలు ఆడటం ఏమిటని వారు ప్రశ్నించారు. మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రైవేటీకరణ నుంచి సంస్థను కాపాడాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు రమేష్, బీఆర్ ఎస్ నస్పూర్ పట్టణాధ్యక్షుడు అక్కూరి సుబ్బన్న, టీబీజీకేఎస్ నాయకులు సత్తయ్య, లాల, అన్వేష్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సంతోష్, ఉత్తేజ్ రెడ్డి, రమేష్ పిట్ కార్యదర్శులు, బీఆర్ ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సింగరేణి బొగ్గు టెండర్ల స్కామ్‌పై ప్రభుత్వం సీబీఐ విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. కేంద్ర కమిటీ సంయుక్త కార్యదర్శి దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బొగ్గు టెండర్లకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బడికెల రమేష్, హన్మంతరావు, బత్తుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాభివృద్ధికి కృషి

**ఖానాపూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ పట్టణంలోని శ్రీశ్రీ వీరాంజనేయ శివ సాయి సమాజ్ జంగల్ హనుమాన్ 29వ వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పండితులు వేద ఆశీర్వదించి, తీర్థప్రసాదాలు అందజేశారు. మహా అన్నదాన ప్రసాదానికి 40 కింట్వాల రైస్ బియం అందించారు. ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు తరలివచ్చారు. ఉదయం నుండే పూజలు నిర్వహించారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
మావలలోని బట్టిసావర్గం బైపాస్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కుచులాపూర్‌కు చెందిన సల్ల విజయలక్ష్మీ మృతి చెందగా, ఆమె కుమారుడు ఉదయ్ గాయాలపాలయ్యారు. ఆదిలాబాద్‌కు బ్యాంకు పని మీద వచ్చిన తల్లి, కుమారుడు బైక్‌పై స్వగ్రామానికి వెళ్తుండగా, నాగపూర్ వైపు వెళుతున్న లారీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది.



## ఇంటి వద్దకే సమ్మక్క సారలమ్మ మహాప్రసాదం

**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
టీజీ ఆర్టీసీ ద్వారా సమ్మక్క సారక్క ప్రసాదాన్ని ఆర్టీసీ కైంటర్‌లో అందుబాటులో ఉంచినట్లు నిర్మల్ డిఎం పందరి తెలిపారు. దేశంలోనే అతిపెద్దదైన గిరిజన వన దేవతల మహా జాతర సమ్మక్క సారలమ్మ వెళ్లలేని వారికి ఆర్టీసీ వారు ఒక గొప్ప అవకాశాన్ని కలిపిస్తున్నారు. నిర్మల్ బస్టాండ్ లో ప్రత్యేక కౌంటర్ ను ఏర్పాటు చేసి కేవలం 299/- రూలకే మీ ఇంటి వద్దకు ఆ మహా ప్రసాదాన్ని కార్గో ద్వారా అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని డిపోమేనేజర్ కే పందరి తెలిపారు. వీటికి సంబందించిన పోస్టర్ ను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఎం) నవీన్ కుమార్ స్టేషన్ మేనేజర్ ఏ.ఆర్.రెడ్డి, వి.జి.రెడ్డి, కార్గో డిఎం. ఈ.కిషోర్ కుమార్, కంట్రోలర్లు ఎం.సి.శేఖర్, గంగన్న పాల్గొన్నారు.



## సమాచార హక్కు చట్టం సామాన్యుడి హక్కు



**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
సమాచార హక్కు చట్టం సామాన్యుడి హక్కు అని ఆర్డీవో లోకేశ్వర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో బుధవారం ఎన్ ఐసీ కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని శాఖల పౌర సంబందాల అధికారులు, సహాయ పౌర సంబంధాల అధికారులకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సమాచార హక్కు చట్టంపై పౌర సంబంధాల అధికారులు, సహాయ పౌర సంబంధాల అధికారులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పౌర సంబంధాల అధికారులు, సహాయ పౌర సంబంధాల అధికారులు సమాచార హక్కు చట్టం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టం ద్వారా అధికార యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉంటుందని చెప్పారు. జిల్లా అధికార యంత్రాంగం అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. సమగ్ర విధి నిర్వహణ, అవినీతి నియంత్రణ సమాచార హక్కు చట్టం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. అర్జీదారుడు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని, సమాచార హక్కు చట్టం సామాన్యుడి హక్కు అని తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు కిషన్ కలెక్టరేట్ ఏవో కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ

**జైనూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
జైనూరు మండలం జంగాం, బూసిమెట్ట గ్రామాల్లో ఈ నెల 22న గురువారం నిర్వహించనున్న రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా సభా ప్రాంగణం, వేదిక ఏర్పాట్లు, ప్రజల సౌకర్యాలు, భద్రతా చర్యలపై నాయకులతో సమీక్షించారు. పర్యటనను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున ప్రజలు హాజరయ్యేలా కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని సుగుణక్క సూచించారు.ప్రజా సమస్యలను నేరుగా డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఈ పర్యటన ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు బాధ్యతగా వ్యవహరించాలని ఆమె కోరారు.సుగుణక్క వెంట జంగాం సర్పంచ్ పెందోర్ అనుసయ-అర్జున్, ఉప సర్పంచ్ సయ్యద్ సజాద్,ఆత్మ చైర్మన్ రాథోడ్ రమేష్,చిల్లె లక్ష్మన్, జాదవ్ రవి,బూసి మెట్ట సర్పంచ్ ఆత్రం సింధు-నగేష్, కొమురం కట్టి, పుండాలిక్.కేజ్జు రావ్, సుదం, సుధాకర్, శ్యామ్ రావ్ ఉన్నారు.



## ఎమ్మెల్యే పాయల్ సమక్షంలో బీజేపీలో యువకుల చేరిక

**ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు దేశ రక్షణకై అందిస్తున్న సుపరిపాలనకు ఆకర్షితులై యువకులు బీజేపీ వైపు చూస్తున్నారని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఎన్నికలు వస్తున్నాయంటేనే అన్ని రాజకీయ పార్టీలకు వెనుకబడిన కే.ఆర్.కే కాలనీ గుర్తుకు వస్తుందని పేర్కొన్నారు. బుధవారం కే.ఆర్.కే కాలనీకి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇప్పటివరకు గెలిచిన కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ ఎమ్మెల్యే లు ఎన్నడూ కే.ఆర్.కే కాలనీ ప్రజల గురించి పట్టించుకోలేదన్నారు. కే.ఆర్.కే కాలనీలో రోడ్లపై నడవలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు తాను సొంతగా తాత్కాలికంగా రోడ్ల సౌకర్యం కల్పించనని గుర్తు చేశారు. వేసవి కాలంలో తాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తమ పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్లను పంపించడం జరిగిందన్నారు. మీ ఆశీర్వాదంతో బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే లు గెలిచిన తర్వాతనే కేఆర్కే కాలనీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అందుచేతనే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం బీజేపీ కి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు రాహుల్, రాము, రత్నాకర్ రెడ్డి, దయాకర్, సాయి, రాము, పద్మ, రేఖ, కాలనీ వాసులు పాల్గొన్నారు.





## పోడు రైతును చితకబాధిన

# ఎఫ్ఎస్వో రవీందర్‌ను సస్పెండ్ చేయాలి

### ఖానాపూర్‌లో అర్ధరాత్రి సీపీఎం నేతల ధర్నా

**ఖానాపూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

ఎఫ్ఎస్వో రవీందర్ క్షక్షపూరితంగా భార్య భర్తలను అరెస్ట్ చేసి చిత్ర హింసలు పెట్టారని. వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బువారం రాత్రి ఖానాపూర్ అటవీ రేంజ్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ఆందోళన నిర్వహించారు. సిపిఎం నిర్మల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెనసురేష్ పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని తర్లపాడు గ్రామ పోడు రైతు బోసు భూమన్న అనే వ్యక్తిని రాత్రి 7 గంటలకు ఖానాపూర్ ఎఫ్ఎస్వో రవీందర్, బీట్ ఆఫీసర్ నరేందర్ అరెస్టు చేసి చిత్రహింసలు పెడుతున్నారని ఆయన అన్నారు. 30 సంవత్సరాలుగా సాగులో ఉన్నటువంటి భూమిని గత ఆరు సంవత్సరాల కింద ఒకసారి 2025 జూన్‌లో మరోసారి ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకొని పోలం గట్లపై ఉన్నటువంటి మామిడి చెట్లను తొలగించి వాటి రూపురేఖలు కనబడకుండా చేసి రైతుపై కక్షగట్టి దాడి చేస్తున్నారు. దీనిని ప్రజలు ప్రజాస్వానికి వాదులు ఖండించాలని ,ఫారెస్ట్ ఎఫ స రవీందర్‌ని వెంటనే సస్పెండ్ చేయాలని పోడు రైతుకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే సాగులో ఉన్న పోడు భూముల జోలికి వెళ్లొద్దని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పదేపదే చెబుతున్న ఫారెస్ట్ అధికారులు పెడచెవిన పెడుతున్నారని అన్నారు. 30 సంవత్సరాలుగా సాగులో ఉన్న ఈ పోడు భూమిని ఈ రైతు ఎందుకు వదులుకోవాలనారు. రాష్ట్రంలో ఒక పద్ధతి ఖానాపూర్‌లో ఈ ఫారెస్ట్ అధికారులు మరో పద్ధతిగా కొనసాగుతున్నది. వెంటనే బోసు భూమన్నను మరియు అతని భార్య లక్ష్మి వెంటనే వదిలిపెట్టాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగేల్లి నర్సయ్య పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన

# వైద్య సేవలందించాలి

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అనిత కోరారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో రీఓరియంటేషన్ అవగాహన కార్యక్రమం నిర్వహించి జిల్లా వైద్యాధికారులకు అసంక్రమణ వ్యాధుల పైన నిర్వహించిన సమీక్షా సమావేశంలో స్టేట్ అసంక్రమణ వ్యాధుల కోఆర్డినేటర్ డాక్టర్ అబ్దుల్ వాసిద్ తో కలిసి డీఎం అండ్ హెచ్ ఓ మాట్లాడారు. జిల్లాలో 30 ఏండ్ల పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధులను గుర్తించి చికిత్సలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి తిరిగి వ్యాధిగ్రస్తులను ముఖ్యం గా బీపీ, షుగర్, క్యాన్సర్ రోగులను గుర్తించి వారి వివరాలను పోర్టల్ లో నమోదు చేయడము చేయాలని ఆదేశించారు. మిడిల్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ దగ్గర ఉన్న వివరములను మందశాతం ఫాలోఅప్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, సిహెచ్ ఓ లింగారెడ్డి, వెంకటేశ్వర్లు, నరసింహస్వామి, ప్రశాంత్, డీపీఓ ప్రశాంతి, డీడీఎం ప్రవళిక, డెమో బుక్క వెంకటేశ్వర్, డీపీహెచ్ఎన్ పద్మ, క్షయ వ్యాధి నియంత్రణ కోఆర్డినేటర్ సురేందర్, వైద్యాధికారులు, సుపర్ వైజర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకు పరిష్కార మార్గం

**ముథోల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

ప్రజలు సత్వర న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తే తప్పకుండా ఆ సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తామని జిల్లా ఎస్పీ జానకీ షర్మిల తెలిపారు. బుధవారం పట్టణంలో పోలీస్ ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామ న్నారు. ముఖ్యంగా కుటుంబ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని పోలీసుల ద్వారా కౌన్సిలింగ్ నిర్వహించి పరిష్కారం చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్పీ రాజేష్ మీనా పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.




## న్యాయవాదుల

# క్రీడా పోటీలు ప్రారంభం



**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ను పురస్కరించుకొని న్యాయవాదులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి సీనియర్ సివిల్ జడ్జి రాధిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్లు రవీంద్రా నికిత తదితరులు పోటీలను ప్రారంభించారు. న్యాయవాదులకు టెన్నిస్ రన్నింగ్, క్యారం, క్రికెట్ ఇతర పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ హైదర్

**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిర్మల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ నియమితులయ్యారు. ఆ పార్టీ జాతీయ నాయకురాలు రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్ చేతుల మీదుగా సయ్యద్ హైదర్ నియామక పత్రాన్ని అందించారు. నిర్మల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర సమీక్ష కార్యదర్శిగా నిర్మితులైన హైదర్ కు పార్టీ నేతలు శ్రీనివాస్ సాదిక్ వినోద్ అభినందనలు తెలిపారు.





















# నాగోబాను దర్శించుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

## గిరిజన సంస్కృతిని కాపాడుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

**ఇంద్రవెల్లి, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో వెలసిన మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం నాగోబాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం సాయత్రం దర్శించుకున్నారు. వారితో పాటు రాష్ట్ర మంత్రి అట్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రికి మెస్రం వంశీయులు, ఆలయ పూజారులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ గర్భాలయంలో నాగోబాకు అభిషేకాలు నిర్వహించి, పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నాగోబా జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దమని, ఈ పురాతన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన పేర్కొన్నారు. కేస్లాపూర్ నాగోబా ఆలయ అభివృద్ధికి, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేస్తుందని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్య రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, గిరిజన బిడ్డల అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, పారిశుధ్యం, రవాణా



సౌకర్యాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా ఆదేశించారు. అలాగే, శాంతిభద్రతల పరిరక్షణలో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రిని, మంత్రి, ప్రజాప్రతినిధులు, అధికారులను మెస్రం వంశీయులు శాలువాలతో సన్మానించి, నాగోబ చిత్రపటాలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు, మెస్రం వంశీయులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



























# మీరు లేనిదే నేను లేను



"రికార్డులు వస్తుంటాయి.. పోతుంటాయి. కానీ. ప్రేక్షకులు నాపై కురిపించే ప్రేమ మాత్రం శాశ్వతం" అంటున్నారు కథానాయకుడు చిరంజీవి. తన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం బాక్సాఫీస్ బరిలో భారీ విజయాన్ని అందుకున్న నేపథ్యంలో తెలుగు ప్రేక్షకులు, అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ సామాజిక మాధ్యమాల్లో ఓ ప్రకటన విడుదల చేశారు. "మా చిత్రానికి ప్రేక్షక దేవుళ్ల ఆదరణ, అపూర్వమైన విజయాన్ని చూస్తుంటే నా మనసు కృతజ్ఞత భావనతో నిండిపోతోంది. నేనెప్పుడూ నమ్మేది ఒకటే. నా జీవితం మీ ప్రేమాభిమానాలతో ముడిపడింది. మీరు లేనిదే నేను లేను. ఈరోజు మళ్లీ అదే నిజమని నిరూపించారు. ఈ విజయం పూర్తిగా నా ప్రియమైన తెలుగు ప్రేక్షకులది. నా ప్రాణ సమానమైన అభిమానులది. డిస్ట్రిబ్యూటర్లది. సినిమాకి ప్రాణం పెట్టి పని చేసిన ప్రతి ఒక్కరిదీ. ముఖ్యంగా దశాబ్దాలుగా నా వెంట నిలిచిన వారందరిది. వెండితెరపై నన్ను చూడగానే ప్రేక్షకులు వేసే విజిల్స్, చప్పట్లే నన్ను నడిపించే నా శక్తి. ఈ బ్లాక్‌బస్టర్ విజయం వెనుక ఎంతో కృషి చేసిన మా దర్శకుడు అనిల్ రావిపూడికి, నిర్మాతలు సాహు గారపాటి, సుస్మిత కొణిదెలతో పాటు చిత్ర బృందం మొత్తానికి ధన్యవాదాలు. ఈ సంబరాన్ని అలాగే కొనసాగిద్దాం" అంటూ చిరు తన లేఖలో రాసుకొచ్చారు. 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రంలో 'హై...హై' అంటూ సాగే పాట అభిమానులను అలరించింది. ఈ పాట పాడింది చిరంజీవి మేనకోడలు నైరా అని తెలియచేస్తూ అనిల్ రావిపూడి పోస్ట్ పెట్టారు. నైరా... చిరు సోదరి మాధవి కుమార్తె అని వెల్లడించారు.



## 'స్లమ్ డాగ్'లో దునియా విజయ్

విజయ్ సేతుపతి - పూరి జగన్నాథ్ కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'స్లమ్ డాగ్'. 33 టెంపుల్ రోడ్.. అన్నది ఉపశీర్షిక. పూరి, ఛార్మి, జెబి నారాయణరావు కొండ్రోళ్ల నిర్మిస్తున్నారు. సంయుక్త, టబుతో పాటు దునియా విజయ్ కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. మంగళవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రం నుంచి ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. ఆ పోస్టర్‌లో విజయ్ రఫ్‌లుక్‌లో స్టైలిష్‌గా కనిపించారు. ఆయన కెరీర్‌లో ఇప్పటి వరకు చేయని విధంగా చాలా కొత్తగా ఈ పాత్ర ఉండనున్నట్లు చిత్ర వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈ వేసవిలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతమందిస్తున్నారు.

## రావమ్మా...బుట్టబొమ్మా

బుట్ట బొమ్మ పూజా హెగ్డే టాలీవుడ్ కి దూరమైంది. రెండేళ్ల క్రితం వరకు తెలుగులో స్టార్ హీరోలు హీరోయిన్ గా మొదటి ఆప్షన్ గా పూజా హెగ్డేని ఎంపిక చేసుకునే వారు. దర్శక నిర్మాతలు కూడా పూజా హెగ్డే సినిమాలో ఉంటే గ్లామర్ పరంగా కలిసి వస్తుందని అనుకునే వారు. కానీ ఎప్పుడైతే రాధే శ్యాం పోయిందో అప్పటికే ఆమె గ్రాఫ్ పడిపోతూ రాగా ఆ తర్వాత గుంటూరు కారం సినిమా నుంచి ఆమె ఎగ్జిట్ అవ్వడం టాలీవుడ్ ని మరింత దూరం చేసుకుంది.గుంటూరు కారం సినిమాలో పూజా హెగ్డే చేస్తే ఎలా ఉండేదో కానీ ఆమె చేయాల్సిన రోల్ ని శ్రీలీల చేసింది. ఐతే తెలుగు ఆడియన్స్ బుట్ట బొమని బాగా మిస్ అవుతున్నారు. అఫ్కోర్స్ రేసులోకి కొత్త హీరోయిన్స్ వచ్చారు. ఆల్రెడీ రష్మిక సూపర్ ఫాం కొనసాగిస్తుంది. శ్రీలీల, భాగ్య శ్రీ ఇలా కొత్త హీరోయిన్స్ తమ టాలెంట్ చూపిస్తున్నారు. అయినా కూడా పూజా హెగ్డేకి ఛాన్స్ ఇవ్వాల్సిందే అన్నది తెలుగు ఆడియన్స్ కామెంట్.తెలుగు సినిమాలతోనే బాలీవుడ్ లో పాపులారిటీ తెచ్చుకుంది పూజా హెగ్డే. హిందీలో ఆమెకు పెద్దగా క్రేజ్ రాలేదు. ఎప్పుడైతే టాలీవుడ్ లో స్టార్ స్టేటస్ దక్కించుకుందో అప్పుడు హిందీలో కూడా అలాంటి అవకాశాలే వచ్చాయి. టాలీవుడ్ కాదు కానీ కోలీవుడ్ లో పూజా హెగ్డేకి అవకాశాలు వస్తున్నాయి. సూర్యతో రెట్రో చేసిన ఈ బ్యూటీ జన నాయగన్ లో నటించింది.లారెన్స్ చేస్తున్న కాంచన 4లో కూడా పూజా హెగ్డే ఛాన్స్ అందుకుంది. ఐతే తమిళ, హిందీ సినిమాలు ఓకే కానీ పూజా బేబ్ టాలీవుడ్ ఛాన్స్ ల కోసం ఆమె ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే దుల్కర్ సల్మాన్ నెక్స్ట్ సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. రవి అనే నూతన డైరెక్టర్ చేస్తున్న సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్ గా నటిస్తుంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు అమ్మడు భారీ రెమ్యునరేషన్ డిమాండ్ చేసిందని టాక్.అవకాశాలు రాకపోయినా డిమాండ్ విషయంలో పూజా హెగ్డే ఎక్కడ తగ్గట్లేదు. మరి దుల్కర్ సినిమాతో పాటు తెలుగులో మరికొన్ని ఛాన్స్ లు ఏవైనా అందుకుంటుందా లేదా అన్నది చూడాలి. పూజా బేబ్ గ్లామర్ షో కోసం ఆమె ఫ్యాన్స్ ఎంతో ఎగ్జైటింగ్ గా ఉన్నారు. తెలుగు మేకర్స్ ఆమెకు మరో అవకాశాన్ని ఇవ్వాలని వాళ్లు రిక్వెస్ట్ చేస్తున్నారు.దుల్కర్ సల్మాన్ తో టాలీవుడ్ ఛాన్స్ అందుకున్న పూజా హెగ్డే మళ్లీ ఇక్కడ హిట్ ఫాం కొనసాగిస్తుందేమో చూడాలి. బాలీవుడ్ కన్నా సౌత్ సినిమాల మీదే ఎక్కువ ప్రేమ చూపిస్తున్న పూజా హెగ్డేకి మళ్లీ తన స్టార్ ఫాం రోజులు తిరిగి రావాలని ఫ్యాన్స్ కోరుతున్నారు.

## నిఖిల్'స్వయంభు' వాయిదా ?



మన టాలీవుడ్ లో ఉన్నటువంటి యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోస్ లో నిఖిల్ సిద్ధార్థ్ కూడా ఉన్నారు. మరి నిఖిల్ హీరోగా నటించిన లేటెస్ట్ అవైటెడ్ చిత్రమే 'స్వయంభు'. భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న ఈ పీరియాడిక్ చిత్రంని దర్శకుడు భరత్ కృషామాచారి గ్రాండ్ గా ప్లాన్ చేస్తున్నారు.ఇక ఈ సినిమా షూటింగ్ చాలా కాలంగా కొనసాగుతుండగా ఫైనల్ గా రిలీజ్ డేట్ ని కూడా వారు లాక్ చేశారు. ఇలా ఫిబ్రవరి 13న పాన్ ఇండియా లెవెల్లో విడుదలని ఫిక్స్ చేశారు. కానీ లేటెస్ట్ బజ్ ప్రకారం ఈ సినిమా ఈ డేట్ నుంచి వాయిదా పడ్డట్టు తెలుస్తుంది. సినిమాకి ఇంకా పోస్ట్ ప్రొడక్షన్ పనులు బాకీ ఉన్నందున ఈ వాయిదా అన్నట్టు టాక్.కొంచెం ఆలస్యం అయ్యినా బెస్ట్ అవుట్ పుట్ నే మేకర్స్ అందించాలని చూస్తున్నారట. అందుకే ఫిబ్రవరి నుంచి మార్చ్ లేదా ఏప్రిల్ రిలీజ్ కి చూస్తున్నారని తెలుస్తుంది. మరి కొత్త డేట్ పై అఫీషియల్ క్లారిటీ రావాల్సి ఉంది. ఇక ఈ సినిమాకి సలార్ సంగీత దర్శకుడు రవి బస్రూర్ సంగీతం అందిస్తుండగా పిక్సెల్ స్టూడియోస్ వారు నిర్మాణం వహిస్తున్నారు.








# పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

- ఆదివాసీ బిడ్డలకు నాణ్యమైన విద్యే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం
- గిరిజనుల సమగ్రాభివృద్ధికే ప్రభుత్వ ప్రాధాన్యం
- విద్య, భూమి, ఆరోగ్యం, సంస్కృతి పరిరక్షణపై ప్రత్యేక దృష్టి
- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం
- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : వెడ్మ బొజ్జు

**ఉట్నూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
గిరిజనుల ఎదుగుదలకు ఇందిరా సౌరగిరి జల వికాసం పథకం తీసుకువచ్చినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ట్రైకార్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ తేజవత్‌లతో కలిసి ఉట్నూర్ మండలంలోని కుమ్మరి తండా, దంతన్‌పల్లి, పులిమడుగు ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్ భూములకు కరెంటు లేకపోయినా సోలార్ ద్వారా సాగులోకి తెచ్చేందుకు ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం తీసుకొచ్చినట్టు తెలిపారు. గిరిజనులపై రూపాయి భారం పడకుండా సోలార్ ద్వారా పనిచేసే వ్యవసాయ పంప్ సెట్లు, డ్రిప్పు, పామ్ ఆయిల్, అవకాడో మొక్కలు సైతం ఉచితంగా పంపిణీ చేస్తామని ఎందుకుగానో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల కోసం 12,500 కోట్లు ఖర్చు చేస్తున్న తెలిపారు. నల్లమల అడవి ప్రాంతంలోని అచ్చంపేట డివిజన్లో ఇప్పటికే ఈ పథకాన్ని మనలోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. ఆదిలాబాద్ గిరిజన ప్రాంతాల్లోనూ ఈ పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్, ఐటిడిఏ పిఓ లను ఆదేశించినట్లు తెలిపారు. 2023 నడి వేసవిలో పాదయాత్రను ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రారంభించాను ఆ సందర్భంగా ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు నేను కలిసిన వారి పేర్లు చెప్పిన సమస్యలు అన్ని డైరీలో రాసుకున్నానని బడ్జెట్ సమయంలో ఆ అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. చికమాన్ ప్రాజెక్టు, పులిమడుగు ప్రాజెక్టు, త్రివేణి సంగమం కావాలని అడిగారు బడ్జెట్లో వాటికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. పాదయాత్ర సమయంలో కుమ్మరిగూడెం ప్రజలు కలిసి అడవి నుంచి తవణం మట్టి తీసుకుపోనివ్వడం లేదని విన్నవించారు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకు వచ్చాను వారు పరిష్కరించారు. మీకు కావాల్సిన మట్టిని అడవి నుంచి తెచ్చుకోవచ్చని తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడం, ఆదివాసీలకు సమగ్రాభివృద్ధి కల్పించడంతో పాటు వారి పిల్లలకు నాణ్యమైన, అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల అవసరాలను కేంద్రంగా చేసుకొని ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

**రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్**

ఉట్నూర్ మండలం కుమ్మరి తాండలో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గిరిజన బిడ్డలు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యనభ్యసించి, దేశ భవిష్యత్తును నిర్మించే ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఖానాపూర్ నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.13 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్లకు ఉప ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. వీటి ద్వారా రైతులకు, గృహాలకు నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక సంక్షేమ పథకాలపై సమగ్రంగా వివరించారు. ప్రజల సంక్షేమశీ కోసం నేరుగా నగదు బదిలీ ద్వారా ఇప్పటివరకు రూ.1,21,874 కోట్లను ప్రజల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మహిళా సాధికారత లక్ష్యంగా ఏటా మహిళా సంఘాలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలో రూ.12,500 కోట్లతో 'ఇందిరా సౌర గిరి వికాసం' పథకం అమలు చేస్తున్నామని, వరికి క్వింటాల్ కు రూ.500 బోనస్ తో పాటు రైతు రుణమాఫీ అమలు చేస్తున్నామని తెలిపారు. 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ ద్వారా ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పారు. అలాగే గిరిజన మహిళలకు ఆర్ఓఎఫ్ఆర్ భూ హక్కు పట్టాలను ఉప ముఖ్యమంత్రి అందజేశారు. చిక్మాన్, పులిమడుగు త్రివేణి సంగమం ప్రాజెక్టులను త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. అనంతరం గిరిజన దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు పంపిణీ చేసి, గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ క్యాలెండర్‌తో పాటు 'జ్ఞాన ధార' మ్యాగజిన్ ను ఆవిష్కరించారు.

**గిరిజనుల సమగ్రాభివృద్ధికే ప్రభుత్వ ప్రాధాన్యం...**
**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్పష్టం**

గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపడుతోందని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలలను మరింత బలోపేతం చేయడంతో పాటు, మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. గిరిజన పండుగలు, ఆచారాలకు తగిన గౌరవం కల్పించడంతో పాటు, సమ్మక్క-సారలమ్మ జాతర వంటి మహా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు. పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమ ని, అర్హులైన ప్రతి గిరిజనుడికి న్యాయం చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. భూ సమస్యలపై ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అలాగే, ఏజెన్సీ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలను మరింత మెరుగుపరచడం, మారుమూల తండాలకు రహదారి సౌకర్యం కల్పించడం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. గిరిజనులు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందన్నారు. దళారీ వ్యవస్థను నమ్మకుండా, ప్రభుత్వ పథకాలను నేరుగా వినియోగించుకోవాలని గిరిజన ప్రజల కు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, సీఎండీ వరుణ్ రెడ్డి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, బోథ్ ఎమ్మెల్యే అనిల్, ప్రజలు పాల్గొన్నారు.

















# ఆదివాసుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- కోలాంగూడలో కొమురం సూరు విగ్రహానికి
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ...
- ప్రపంచానికే ఆదర్శంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

## ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ఉట్నూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం, గిరిజనుల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు కొమురం సూరు త్యాగాలు చిరస్మరణీయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉట్నూర్ మండలం కోలాంగూడ గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి, రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి కొమురం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో అణచివేతకు వ్యతిరేకంగా కొమరం సూరు సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కుల కోసం కొమురం సూరు సాగించిన పోరాటం ప్రతి తరానికి మార్గదర్శకమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ భూమి హక్కుల పట్టాల సమస్యను సమగ్రంగా పరిష్కరిస్తామని, అర్హులైన ప్రతి ఆదివాసీకి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా సౌర జల గిరి వికాసం పథకం ద్వారా గిరిజన భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వివరించారు. గిరిజనులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, ఆధునిక సాగు పద్ధతులు, అధిక ఆదాయం ఇచ్చే పంటలను అవలంబించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు.


**ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ...**
రాష్ట్రంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియని, ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం ఉట్నూర్ పర్యాటకలో భాగంగా మండలంలోని దంతన్‌పల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు లింగంపల్లి సుగుణ ఇంటిని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి ప్రారంభించారు. ఇందిరమ్మ లబ్ధిదారులు సుగుణను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023లో ఈ ప్రాంతంలో పర్యటించిన సమయంలో అనేక మంది ఇందిరమ్మ ఇళ్లు కోసం విన్నపాలు పెట్టుకున్నారని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన వారికి మంజూరు చేస్తామనీ హామీ మేరకు ఇండ్లను మంజూరు చేస్తున్నమని, రాష్ట్రంలో 4లక్షల 50వేలు, జిల్లాలో 16,387 ఇండ్లు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెను వెంటనే నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. ఇండ్ల నిర్మాణాలలో వేగవంతం చేయాలని సుంచించారు. అంతకుముందు గ్రామానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, మంత్రి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌కు గ్రామస్తులు డప్పు వాయిద్యాలు, పూలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గృహ యజమానితో పాటు వారి కుటుంబ సభ్యులకు మంత్రులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రికి అంబేద్కర్ చిత్రపటాన్ని అందించి సత్కరించారు.

**ప్రపంచానికే ఆదర్శంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు**
ప్రపంచానికే ఆదర్శంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు నిలుస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖానాపూర్ నియోజకవర్గ పరిధిలోని ఉట్నూర్ లోని కుమ్మరితాండ గ్రామ సమీపంలో నూతనంగా నిర్వహించబోయే పాఠశాల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఒకే చోట ఉండనున్నాయన్నారు. ఈ స్కూల్ లో సకల సౌకర్యాలతో భవనం ఏర్పాటు చేయబడుతుందన్నారు. నిర్మాణం విషయంలో నిబంధనలు పాటిస్తూ నిర్ణీత సమయానికి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, పార్టీ నాయకులు, అధికారులు ఉన్నారు.

**కోలాంగూడలో కొమురం సూరు విగ్రహానికి**
ఆదివాసుల హక్కుల పరిరక్షణ కోసం, గిరిజనుల ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన వీరుడు కొమురం సూరు త్యాగాలు చిరస్మరణీయమని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఉట్నూర్ మండలం కోలంగూడ గ్రామంలో పర్యటించిన ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి కొమురం సూరు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో అణచివేతకు వ్యతిరేకంగా కొమరం సూరు సాగించిన పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆయన ఆశయాలను సాకారం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. గిరిజనుల హక్కుల కోసం కొమురం సూరు సాగించిన పోరాటం ప్రతి తరానికి మార్గదర్శకమని, ఆయన ఆశయ సాధన కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గిరిజనులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న అటవీ భూమి హక్కుల పట్టాల సమస్యను సమగ్రంగా పరిష్కరిస్తామని, అర్హులైన ప్రతి ఆదివాసీకి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా సౌర జల గిరి వికాసం పథకం ద్వారా గిరిజన భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వివరించారు. గిరిజనులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, ఆధునిక సాగు పద్ధతులు, అధిక ఆదాయం ఇచ్చే పంటలను అవలంబించి ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, పిఓ యువరాజ్ మర్మాట్, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో ఆదివాసీలు పాల్గొన్నారు.












# వైభవంగా ప్రారంభమైన వసంత పంచమి వేడుకలు

- విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న ఆలయం
- మూడు రోజులపాటు కొనసాగనున్న వేడుకలు

**ముథోల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో వసంత పంచమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం వేకువజామున 4 గంటలకు మంగళవాయిద్య సుప్రభాత సేవతో అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకంతో ఉత్సవాలను ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుండి వేద పటణము, చండీ సహిత మీద దక్షిణామూర్తి యాగ సంకల్పం, గణపతి పూజ పుణ్యాహవచనం వంటి పూజాధి కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు.

**విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న ఆలయ క్షేత్రం...**
బాసర ఆలయ క్షేత్రం వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారి ఆలయంతో పాటు మహంకాళి, వేదవ్యాస నది ఒడ్డున గల సర్వేశ్వర ఆలయానికి నూతన రంగులు వేయగా అదేవిధంగా వివిధ రకాల రంగురంగుల విద్యుత్ దీపాలు అలంకరించడంతో అటు ఆలయ క్షేత్రంలోని టీటీడీ వందరూముల గదులతో పాటు డార్మెంటరీ వసతి గృహాలకు ఎటు చూసినా వివిధ చిత్రాలతో ఆలయ క్షేత్రంలోని వివిధ రంగురంగుల విద్యుత్ కాంతుల మధ్య మెరిసిపోతున్న ఆలయ క్షేత్రం దీనితో భక్తులకు గ్రామస్తులకు ఎంతో సంతోషాన్ని అందిస్తున్నది.

**మూడు రోజులపాటు వేడుకలు...**
బాసర ఆలయ క్షేత్రంలోని ముఖ్యంగా సంవత్సరంలో మూడు వేడుకలు అనగా వసంత పంచమి అమ్మవారి జన్మ దినం గురు పౌర్ణమి నవరాత్రి ఉత్సవంలో మూల నక్షత్రం ఈ మూడు వేడుకలకు ఆశిష్య జనకంగా భక్తులు వచ్చి తమ మొక్కులను తీర్చుకుంటారు ఈ నేపథ్యంలో ఆలయంలోని ఇప్పటికే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ కేట్లను వేరువేరుగా ఏర్పాటు చేయగా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడంతో పాటు అంతేకాకుండా రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో బాసర ఆలయం తరపున భక్తులకు ముఖ్యంగా మహిళలకు చిన్నారులకు ప్రత్యేక మొబైల్ మరుగుదొడ్లతో పాటు ఉచిత మెడికల్ క్యాంపులు చేపడతామని అలా అధికారులు పేర్కొన్నారు ఇప్పటికే జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల వివిధ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు.



# నమో.. నాగోబా

## పేర్సపెన్ దేవతకు పూజలు...
## బాన్ దేవతలకు సంప్రదాయ పూజలు...

**ఇంద్రవెల్లి, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
పుష్య మాసం అమావాస్యను పురస్కరించుకొని జనవరి 18 అర్ధరాత్రి మహాపూజతో నాగోబా జాతర ప్రారంభమైంది. దీంతో జాతర నాల్గవ రోజుకు చేరింది. బుధవారం మెస్రం వంశీయుల వారి సంప్రదాయ పూజలు పేర్సపెన్, బాన్‌పెన్‌లను నిర్వహించారు. కాగా నాగోబా దర్శనం కోసం తెలంగాణ రాష్ట్రంతో పాటు వివిధ రాష్ట్రాల నుంచి చిన్న పెద్ద తేడా లేకుండా భక్తులు తండోప తండాలుగా రావడంతో నాగోబా ఆలయ పరిసరాల్లో జనసంద్రమైంది. మాజీ ఎంపీ సోయం బాపురావు నాగోబాను ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేసి నాగోబా చిత్రపటాన్ని బహుకరించారు. నేడు ప్రభుత్వ ఆధ్వర్యంలో నాగోబా దర్బార్ నిర్వహించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

**పేర్సపెన్ దేవతకు పూజలు...**
నాగోబా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న గోవాడ్ నుంచి మెస్రం వంశీయులు వారి వాయిద్యాలతో శోభాయాత్రగా ఆలయ వెనుక భాగంలో పెర్సపెన్ పూజలు నిర్వహించారు. ముందుగా పవిత్ర గంగాజలంతో శుద్ధి చేసి పెర్సపేన్ కు సంప్రదాయ పూజలు చేశారు. పేర్సాపెన్ కు నైవేద్యం సమర్పించి సహపంక్తి భోజనాలు చేశారు.

**బాన్ దేవతలకు సంప్రదాయ పూజలు...**
గోవాడ్ వద్ద నుంచి ఆలయ వెనుక భాగంలో ఉన్న బాన్ దేవత ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. కొత్తగా బేటింగ్ ఆయన కోడళ్లు కోనేరు వద్ద నుండి పవిత్ర జలాన్ని తీసుకొని రావడంతో మెస్రం వంశ అల్లులు పాత పుట్టను తొలగించారు. అనంతరం వంశ మహిళలు ,ఆడపడుచులు కోనేరు నీటితో కొత్త పుట్టలను తయారుచేసి సంప్రదాయ బద్ధంగా పూజలు చేసి నైవేద్యం సమర్పించారు.

# ఖానాపూర్ పట్టణ అభివృద్దే లక్ష్యం : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మున్సిపాలిటీతో పాటు పట్టణ సమగ్ర అభివృద్దే తన ప్రధాన లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని 11, 12 వార్డుల్లో బుధవారం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధికారికంగా ప్రారంభించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనుల వల్ల వార్డు వాసులకు రాకపోకలు మరింత సులభం అవుతాయని, అలాగే పారిశుద్ధ్య సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఖానాపూర్ పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, మార్కెట్ వైస్ చైర్మన్ అబ్దుల్ మజీద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోనికేని దయానంద్‌తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# భక్త జనసంద్రమైన నాగోబా

**ఇంద్రవెల్లి, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
మెస్రం వంశీయుల మహాపూజలతో ప్రారంభమైన నాగోబా జాతరకు భక్తజన సంద్రంగా మారింది. విశిష్టమైన ఈ జాతరను కన్నులారా చూసేందుకు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. బుధవారం సైతం వందలాది మంది నాగోబాను దర్శించుకున్నారు.





# బాసర విశిష్టత చాలా గొప్పది

## అమ్మవారిని దర్శించుకున్న గరికపాటి కుటుంబ సభ్యులు

**ముథోల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**
భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన అమ్మవారి ఆలయ క్షేత్రంలో ప్రముఖ ప్రవచనకర్త పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ గరికపాటి నరసింహారావు కుటుంబసమేతంగా శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గరికపాటి నరసింహారావు రాకతో ఆలయ అధికారులు పూర్ణకుంభమేళంతో ఘనంగా స్వాగతం పలికి అనంతరం ఆలయ మర్యాదలతో అమ్మవారి గర్భగుడిలో గరికపాటి నరసింహారావుతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఆలయ వేద పండితులు వేదమంత్రాల మధ్య కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేపట్టి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి తీర్థ లడ్డు ప్రసాదాలను అందజేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం గరికపాటి నరసింహారావు నేరుగా ఆదాక్షేత్రంలోని పాత ఆలయ కార్యాలయం ముందర భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఇటీవల నిజామాబాద్ జిల్లా బోధనలో ఓ పాఠశాలలోనే తమ ప్రవచనం చేస్తుండగా బాసర ఆలయ అధికారిని అంజనీదేవి వచ్చి మా ఆలయానికి ఒకసారి రావాలని విన్నవించగా వారి ఆదేశాల మేరకు వసంత పంచమి వేడుకల్లో భాగంగా మొదటి రోజు వచ్చి అమ్మవారిని దర్శించు కోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. బాసర అమ్మవారి ఆలయ విశిష్టత చాలా గొప్పదని కొనియాడుతూ ఇక్కడ గతంలో పురాణాలు చెప్పినటువంటి విధంగా మహాభారత యుద్ధం జరిగిన క్షేత్రం పుణ్య నది గోదావరి నది ఉండడం నదిలో నిత్యం స్నానం ఆచరిస్తూ వ్యాస మహర్షి యొక్క విశిష్టత చాలా గొప్పదని కొనియాడుతూ సాక్షాత్తు వ్యాస మహర్షి ముగ్గురు అమ్మవారులను ఇసుకతో తయారుచేసి విగ్రహాలను స్థాపించడంతోపాటు ఇక్కడ అనేక మహా పురుషులు సాక్షాత్తు బ్రహ్మాదేవుడు కూడా ఇక్కడ తపస్సు చేసినటువంటి ఘనత ఉందని ఈ ప్రాంతంలో ఉన్నవారు చాలా పుణ్యవంతులని సాక్షాత్తు సరస్వతి దేవి యొక్క క్షేత్రంలో ఉన్నమంటే అమ్మవారి యొక్క కరుణకటాక్షాలు మీకు ఎల్లప్పుడూ ఉంటాయని, సనాతన హిందూ ధర్మం ప్రకారం ప్రతి ఒక్కరు ధర్మాన్ని మర్చిపోకుండా నిత్యం దైవనమాస్మరణతో తలుచుకుంటూ ఉంటే మనిషి అనుకున్నది సాధిస్తాడని ప్రతి మనిషికి సుఖదుఃఖాలు జీవితంలో ఉంటాయి దాన్ని ఎదుర్కొని దేవనామస్మరణతో చింతన ఏకాగ్రత ఉంటే సాధన చేస్తూ ఉంటే అనుకున్నది సాధించవచ్చు అని మనశ్శాంతితో అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఇక్కడ వేద పట్టణాలు వింటూ అమ్మవారిని స్మరిస్తే మన అనుకున్న పనులు జరుగుతాయన్నారు. భక్తులు, గ్రామస్తులు పెద్దఎత్తున హాజరై గరికపాటి నరసింహారావు ప్రవచనం శ్రద్ధగా విన్నారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఏఈఓ సుదర్శన్ గౌడ్, శివరాజ్ నారాయణ పటేల్, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.